క్లుప్తంగా

3న సాహిత్య సదస్సు

కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం సాహిత్య సదస్సు నిర్వహించనున్నట్లు ఆ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10.00 గంటలకు శ్రీ వెంకటేశ్వర సాంస్కృతిక మండలితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. నగరానికి చెందిన ప్రముఖ రంగ స్థల నటులు ఎస్.నాగముని, ప్రముఖ పౌరాణిక నాటక రచయిత ముత్తరాజు సుబ్బారావు జీవితం–సాహిత్యం అనే అంశంపై ప్రసంగించనున్నట్లు తెలిపారు.

సాంస్కృతిక చైతన్యం అవసరం

కడప వైఎస్సార్ సర్కిల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టడానికి దేశంలో సాంస్కృతిక చైతన్యం ఎంతైనా అవసరమని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తూ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కళాకారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన డిసెంబర్ మాసంలో ఆందోళనకు సిద్ధపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గుంటి వేణుగోపాల్, రమేష్, శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కడప వైఎస్సార్ సర్కిల్ : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు గా గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులుగా ఎస్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నార్ల ప్రకాశం, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు కె.వెంకటరమణ, పి రాజు, సహాయ కార్యదర్శిగా వై ప్రకాశం, మధు, సుబ్బరాయుడు, కోశాధికారిగా అడిగే వెంకటరమణను ఎన్నుకున్నారు.

4న ప్రత్యేక పూజలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ఊటుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలోని శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా 4వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం శివునికి పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి

వైవీయూ : వైవీయూలో జాతీయ సేవాపథకం –9 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో భారతదేశం పాత్ర' అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి విచ్చేసి బహుమతులు అందజేసి అభినందించారు.

3న చదరంగం టోర్నమెంట్

కడప స్పోర్ట్స్: కడప నగరం మస్తాన్‌వలీ వీధిలోని చదరంగం హాల్‌లో ఈనెల 3వ తేదీ ఆదివారం జిల్లాస్థాయి ఓపన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి డి. అనీస్‌దర్బారీ తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో పాటు టాప్–10 స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8341255151 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి జాతీయ సదస్సు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలోని హ్యుమానిటీస్ భవనంలో సురభి సమావేశ మందిరంలో డిసెంబర్ 1, 2 తేదీల్లో రెండురోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు సంచాలకులు ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. తమిళ్ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ పల్లక్కాడ్, డీఏవీ కాలేజ్ అజ్మీర్ సహకారంతో 'వనవిల్ కె. రవి – రచనల్లో భిన్న దృక్పథాలు' అన్న అంశంపై రెండురోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు 'ఎయిడ్స్ దినం' ర్యాలీ

కడప రూరల్: ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా శుక్రవారం నిర్వహించే కార్యక్రమాలను జయప్రదం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ రవిబాబు తెలిపారు. ఉదయం 9 గంటలకు కడప మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కొత్త కలెక్టరేట్ సభా భవనం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం 10 గంటలకు సభా భవన్ హాల్‌లో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌హెచ్‌జీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగ, వ్యాపార వర్గాలు తదితరులు పాల్గొని ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు మద్దతు తెలపాలన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ఎమ్మెల్సీలు జకియాఖానం, డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



ఎమ్మెల్సీ రామచంద్రయ్య, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

కడప, కార్పొరేషన్: కడప నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అమీర్ పీర్ దర్గా (పెద్ద దర్గా)ను గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా ఆయన నంద్యాల నుండి బయలుదేరి గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోపాటు ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, టీటీడీ మాజీ చైర్మన్ ఎస్. వి సుబ్బారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారు. ఈ సందర్భంగా సీఎంకు కడప విమానాశ్రయంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా ఎమ్మెల్సీలు జకియా ఖానం, పి. రామసుబ్బారెడ్డి, సి. రామచంద్రయ్య, ఎం.వీ రామచంద్రారెడ్డి, డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, దాసరి సుధ, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, సుధీర్ రెడ్డి, నవాజ్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ పి. రామాంజుల రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీనివాస్, సురేష్, ఏసీఏ జిల్లా అధ్యక్షుడు భారత్ రెడ్డి, ఇతర నాయకులు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా అందరినీ పేరుపేరునా పలకరించారు. తర్వాత అమీర్ పీర్ దర్గా (పెద్ద దర్గా)కు చేరుకున్నారు.

– పెద్దదర్గాను సందర్శించేందుకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం లభించింది. పెద్దదర్గాలో సీఎంకు వైఎస్సార్‌సీపీ నాయకులు, హరూన్ గ్రూప్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌బి అహ్మద్‌బాషా పుష్పగుచ్ఛం అందజేసి



ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్‌బి అహ్మద్‌బాషా

స్వాగతం పలికారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం అల్లుడు ఉమైర్ ఉన్నారు.

ముఖ్యమంత్రికి వీడ్కోలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద దర్గా దర్శనం అనంతరం కడప విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుంచి గన్నవరానికి బయలుదేరి వెళ్లారు. కడప విమానాశ్రయంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.



కలెక్టర్ విజయరామరాజు



ఎస్పీ సిద్దార్థ కౌశల్

నవరత్న పథకాలకు దేశ వ్యాప్త గుర్తింపు

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని వైఎస్సార్ సీపీ క్లస్టర్ పార్టీ అధ్యక్షుడు పి. జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక 22వ డివిజన్‌లోని మారుతీనగర్‌లో ×వై ఏపీ నీడ్స్ జగన్‡ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రదర్శించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్లు పంచి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్‌చార్జి రామచంద్రయ్య, 20వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, టీపీ వెంకట సుబ్బమ్మ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

7వ డివిజన్‌లో.... కడప నగరం 7వ డివిజన్‌లోని శంకరాపురంలో భారతీబార్ వీధిలో ×ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి‡ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ క్లస్టర్ పార్టీ అధ్యక్షుడు తోటక్రిష్ణ, జేసీఎస్ ఇన్‌చార్జి మల్లికార్జున, 7వ డివిజన్ ఇన్‌చార్జి గంగరాజులు ఈ కార్యక్రమంలో పాల్గొని, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రదర్శించారు. ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు, కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ నాగేంద్రప్రసాద్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



మారుతీనగర్‌లో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

– కడప నగరంలోని రవీంద్రనగర్‌లో ×వై ఏపీ నీడ్స్ జగన్‡ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, జేసీఎస్ ఇన్‌చార్జి రెడ్డి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ జమాల్‌వలీ పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు సేవలు మరువలేనివి

ఏఎఫ్‌యూ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు అంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురజాడ తన రచనలు, నాటకాల ద్వారా సమాజంలోని దురాచారాలను ఎలుగెత్తి చాటారన్నారు. ప్రజల కష్టాలను అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో తెలియజేశారన్నారు. కన్యాశుల్కం నాటకం ద్వారా బాల్యవివాహాల సమస్యను సమాజానికి అర్థమయ్యేలా వివరించారన్నారు. తెలుగు భాష ప్రచారానికి ఆయన చేసి కృషి ఎనలేనిదన్నారు. ×దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్నా‡ గేయంతో ప్రజల్లో స్ఫూర్తి నింపారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

కడప వైఎస్ఆర్ సర్కిల్ : గురజాడ అప్పారావు చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఇందిరా భవన్‌లో గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్య, సాంస్కృతిక రంగాలకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు కోటిపాటి లక్ష్మయ్య, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొవ్వూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపడమే ధ్యేయం

పెండ్లిమర్రి : భూమి లేని నిరుపేదలకు భూపంపిణీ కార్యక్రమంలో పట్టాలు అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పెండ్లిమర్రి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం భూపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు భూ పంపిణీతో శాశ్విత భూహక్కు కల్పించారన్నారు. మండలంలో 32 మంది లబ్ధిదారులకు భూ పట్టాలు అందించామన్నారు. వీటితో పాటు 22(ఏ)లో ఉన్న అసైన్డ్ భూములు, సర్వీస్ ఈనాం భూములుకు శాశ్వత హక్కు పత్రాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. దీంతో జిల్లాలో వేలాది మంది రైతులకు శాశ్విత ప్రయోజనం లభించిందన్నారు. అనంతరం రైతులకు భూపట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, నాయకులు రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



రైతులకు భూపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకవస్తున్నాడని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.

మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో జర్వంతో పాటు ఇతర చిన్న అనారోగ్య సమస్యలు వచ్చిన సకాలంలో విలేజ్ క్లినిక్‌ల్లో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే సీఎం జగన్ వీటిని ఏర్పాటు చేశారన్నారు. విలేజ్ క్లినిక్‌లలో ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల జబ్బులకు వ్యాక్సిన్లు వేస్తారన్నారు. తిప్పిరెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేయాలి

వీరపునాయునిపల్లె : మండలంలో సాగు చేసిన ప్రతి పంటను రబీ 2023కు సంబంధించి నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని అలిదెన, పాయసంపల్లె గ్రామాల్లో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా పంట నమోదు చేయాలని మండల, జిల్లా, డివిజనల్, రాష్ట్రస్థాయి అధికారులు నమోదు ప్రక్రియను తనిఖీ చేస్తారని ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. పంట నమోదు ఆధారంగానే పంటనష్ట పరిహారం, పంటల బీమా, సున్నావడ్డీ పంటరుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారన్నారు. పంట నమోదు సమయంలో కొత్త సర్వే నంబర్లు సరిహద్దులు చేసుకున్న తరువాతనే కెమెరా ఓపెన్ అవుతుందని జియో కో ఆర్డినేట్ ఆధారంగా పంట నమోదు జరుగుతుదన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతు తమ 1బి, ఆధార్‌కార్డుతో తమ గ్రామ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం మినుము పంటలో పల్లాకు తెగులు, బూడిద తెగులు ఉండటం గుర్తించామని నివారణకు మైక్లో బూటానిల్ లీటరు నీటికి 1 మి.లీ చొప్పున పంటపై పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపామన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు జాగ్రత్తగా ఉండాలని పొలంలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ భాస్కర్‌రెడ్డి, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.



పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు

పాలాభిషేకం



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నిరాశ్రయులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చిత్రపటానికి గురువారం నిరాశ్రయులు పాలాభిషేకం నిర్వహించారు. కడప నగరం జిల్లా పరిషత్ కాంప్లెక్స్‌లోని వసతి గృహంలో ఉంటున్న నిరాశ్రయులు ఇటీవల ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి విన్నవించారు. దీనిపై ఎంపీ స్పందించి మరుగుదొడ్లు, వంట గది, మహిళలకు వసతి కల్పించిన తర్వాతే పాత భవనాన్ని పడగొట్టేలా చూస్తామన్నారు. తన నిధులతో సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇవి నిర్మించిన తర్వాత వసతి గృహాన్ని సందర్శిస్తానన్నారు. తమ సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించినందుకు నిరాశ్రయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వసతి గృహం నిర్వాహకులు శ్రీనివాసులురెడ్డి, కేర్ టేకర్లు రియాజ్, జయమ్మ పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్: కడప నగర శివార్లలోని రామాంజనేయపురంలోని హెలెన్ కెల్లర్స్ చెవిటి, మూగ (బధిరుల) ఉన్నత పాఠశాల, పునరావాస కేంద్రంలోని విద్యార్థులకు గురువారం ఆరోగ్యం– పరిసరాల పరిశుభ్రత అనే అంశంపై జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న బధిర విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మొదటి స్థానాన్ని మోహిత్, ద్వితీయ స్థానాన్ని రెహాన్‌లు సాధించారు. అలాగే ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో మొదటి స్థానం ధరణి, ద్వితీయ స్థానాన్ని స్వప్నిక, జూనియర్ కళాశాల స్థాయిలో మొదటి బహుమతిని గోపీచంద్, ద్వితీయ స్థానాన్ని దుర్గాబాయ్, డిగ్రీ స్థాయిలో మొదటి బహుమతిని నవీన్‌కుమార్, ద్వితీయ బహుమతిని నిస్సార్ గెలుచుకున్నారు. వీరందరికీ డిసెంబర్ 3వ తేదీ తమ సంస్థలో జరగబోవు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో బహుమతులతోపాటుపాటు సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తామని ఆ సంస్థ జనరల్ సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ డాక్టర్ దౌలత్‌ఖాన్ తెలిపారు.

అబద్ధపు హామీలు నమ్మవద్దు

వీరపునాయునిపల్లె : తెలుగుదేశం నాయకులు చెబుతున్న అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని వెల్దుర్తి సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవీ వ్యామోహంతో చంద్రబాబునాయుడు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కలిసి గ్రామాల్లోకి వస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నటువంటి పాలనకు ప్రజలు ఆకర్షితులై ఆయనకు అండగా నిలుస్తుండటంతో వారికి భయం పుట్టుకోస్తోందని ఎలాగైనా ప్రజలను పక్కదారి పట్టించాలన్న ఆలోచనలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, సర్పంచు విశ్వనాథ్, స్థానిక నాయకులు గంగిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3న బ్రాహ్మణ కార్తీక వన భోజనం

కడప కల్చరల్ : సమైఖ్య బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 3న బ్రాహ్మణ కార్తీక వన భోజనాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు జీవీ శివరావు, చైర్మన్ డాక్టర్ కె.గోపినాథ్‌లు తెలిపారు. నగర పరిధిలోని మేడా ఫంక్షన్ హాలు వద్దగల శ్రీ సాయి శ్రీనివాస గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం చేపడతామన్నారు. ఉదయం 9.00 గంటలకు రుద్రాభిషేకం, కైపా కుమారస్వామి రచించిన శ్రీ కుమారగీత పుస్తకావిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. పలు రంగాలలో విశేష ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామని, ప్రముఖులకు సన్మానాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1.00 గంటకు వన భోజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

15 నుంచి వైవీయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సులకు సంబంధించి 1,3,5 సెమిస్టర్ విద్యార్థులకు ఈనెల 15 నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు వైవీయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తెలిపారు. పరీక్షల తేదీవారీగా టైంటేబుల్‌ను సంబంధిత కళాశాలలకు పంపామన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లను పరీక్షల ప్రారంభానికి ముందు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ నుంచి తీసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌లు లేకుండా అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు. కొంత మంది విద్యార్థులు తమ ఆన్‌లైన్ పరీక్ష దరఖాస్తు ఫొటోలు, సంతకాలు లేకుండా సమర్పించారని, అలాంటి విద్యార్థులు తప్పనిసరిగా పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌కు ఫొటోతో కూడిన గుర్తింపు ధృవీకరణపత్రాన్ని సమర్పించాలన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థి అభ్యున్నతికి కృషి



మాట్లాడుతున్న కడప ఎంఈఓ నారాయణ

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాలలు వేదిక కావాలని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కడప ఎంఈఓ పాలెం నారాయణ అన్నారు. కడప జయనగర్‌కాలనీలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో జరుగుతున్న రెండవ రోజు కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఏ అంశం బోధించినా మాతృభాషతో సమన్వయం చేస్తూ అందుకు సంబంధించిన అంశాల సంసిద్ధతతో బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా బోధన చేయాలన్నారు. విద్యార్థుల వర్కు బుక్, ఇంటి పని పరిశీలన పక్కాగా ఉండాలన్నారు. ఇందులో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, ఎస్‌టిఎస్ రామ్మోహన్, సీఆర్‌పీ ఆదిమూలం శంకర్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల



పోస్టర్స్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యారావు

కడప ఎడ్యుకేషన్: యువత ఆకర్షణలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యారావు, విశ్రాంత డిప్యూటీ ఈఓ నాగమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బాలికల కళాశాలలో రాయల్ రసీద్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ రాయల్ కరీముల్లా ప్రచురించిన ఎయిడ్స్‌కు సంబంధించిన పోస్టర్స్‌ను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులు



కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో ఆధునీకరణ పనులు వేగం అందుకున్నాయి. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.90 లక్షలతో చేపట్టిన బ్యాడ్మింటన్ కోర్టు ఆధునీకరణ పనుల్లో ఫ్లోరింగ్‌ను తొలగిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఉడ్‌ను తొలగించే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు. వీటిస్థానంలో మలేషియా నుంచి హిదియా గ్రేడ్ స్ట్రెయిన్ మాటో ఉడ్‌ను ఉపయోగించి సరికొత్తగా తీర్చిదిద్దనున్నారు.

ఘనంగా గౌరమ్మ గ్రామోత్సవం

వల్లూరు : మండల పరిధిలోని పెద్ద లేబాక గ్రామంలో గౌరమ్మ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయంలో పౌర్ణమి రోజున ఆదివారం అమ్మవారిని కొలువు దీర్చి నిత్యం పూజలు నిర్వహిస్తూ వచ్చారు. గురువారం ఆలయం వద్ద నుండి జల్లెడలో కొలువు దీర్చిన అమ్మవారిని భక్తులు చేతులపై మోస్తూ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఒక పక్క వర్షం కురుస్తున్నా యువకులు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.